**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:219 | volume: 1, Issue:219 | ఆదివారం 08 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

## హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలోని ట్రై మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. చెత్త సేకరణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి వాహనానికి ప్రత్యేక ప్రాంతాన్ని కేటాయించి నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. నగర పరిధి విస్తరించిన నేపథ్యంలో కొత్తగా గుర్తించిన డంపింగ్ యార్డులను త్వరితగతిన సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్తను సమీప డంపింగ్ యార్డులకు తరలించేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిర్మాణ రంగానికి సంబంధించిన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాల తరలింపు కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే నగరంలో పరిశుభ్రతను కాపాడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, సీజనల్ వ్యాధుల నివారణకు తగిన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సంతాల్ సదస్సులో రాష్ట్రపతి



**డార్జిలింగ్:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్‌లో నిర్వహించిన తొమ్మిదో అంతర్జాతీయ సంతాల్ సదస్సులో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతాల్ సమాజ చరిత్ర, పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆదివాసీ సమాజం దేశ చరిత్రలో కీలక పాత్ర పోషించిందని ఆమె పేర్కొన్నారు. సంతాల్ సమాజానికి చెందిన మహనీయుల త్యాగాలు దేశానికి గర్వకారణమని రాష్ట్రపతి తెలిపారు. ద్రౌపది ముర్ము మాట్లాడుతూ సుమారు రెండు వందల నలభై సంవత్సరాల క్రితం టిల్కా మాంఝీ దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎగురవేసిన విషయం సంతాల్ సమాజానికి గర్వకారణమని అన్నారు. అనంతరం సుమారు అరవై సంవత్సరాల తర్వాత సిదో–కాన్హు, చంద్–భైరవ్ సోదరులు అలాగే ఫూలో–ఝూనో సోదరీమణులు కలిసి 1855లో సంతాల్ హుల్ తిరుగుబాటును నడిపించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వారి ధైర్యసాహసాలు భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ఆదివాసీ సమాజాలు శతాబ్దాలుగా తమ సంప్రదాయాలను, సంస్కృతిని సంరక్షించుకుంటూ వచ్చాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ, సాంప్రదాయ జీవన విధానం వంటి అంశాల్లో ఆదివాసీ సమాజం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విలువలను భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు. అదే సమయంలో ఆధునిక అభివృద్ధిని కూడా స్వీకరించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. సంప్రదాయాలను కాపాడుకుంటూనే విద్య, సాంకేతికత, అభివృద్ధి మార్గాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఇతర భాషలు, లిపులను కూడా నేర్చుకుంటూ తమ స్వంత భాష, సంస్కృతితో అనుబంధాన్ని కొనసాగించాలని ఆమె కోరారు. ఇలా సంప్రదాయం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత సాధిస్తే ఆదివాసీ సమాజం మరింత ప్రగతిని సాధించగలదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

## భారత సైన్యంలో 345 మంది కొత్త అధికారుల ప్రవేశం



**- పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహణ...**
**- 27 మహిళా కేడెట్లతో సహా మొత్తం 345 మంది నియామకం...**
**- కొత్త తరం అధికారులకు స్వాగతం...**

**గయా:** భారత సైన్యంలో కొత్తగా 345 మంది ఆఫీసర్ కేడెట్లు అధికారికంగా చేరారు. గయాలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా ఈ కేడెట్లను భారత సైన్యంలో వివిధ విభాగాల్లో నియమించారు. మొత్తం 345 మందిలో 27 మంది మహిళా కేడెట్లు కూడా ఉండటం విశేషం. ఈ పరేడ్‌ను సీనియర్ సైనికాధికారి మనోజ్ కుమార్ కత్యార్ సమీక్షించారు. శిక్షణ పూర్తి చేసిన కేడెట్లు సైన్యంలో అధికారులుగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. దేశ సేవ కోసం తాము సిద్ధమని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. శిక్షణ కాలంలో కేడెట్లు కఠినమైన శారీరక, మానసిక పరీక్షలను ఎదుర్కొని విజయవంతంగా పూర్తి చేశారు. వివిధ ఆయుధ విభాగాలు మరియు సేవల విభాగాల్లో వీరిని నియమించనున్నారు. దేశ భద్రతలో కొత్త తరం అధికారుల పాత్ర కీలకమని సైనికాధికారులు తెలిపారు. ఈ పాసింగ్ అవుట్ పరేడ్ భారత సైన్యంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. దేశ రక్షణ కోసం అంకితభావంతో పనిచేసే కొత్త అధికారులను భారత సైన్యం స్వాగతించింది.

## సమాజ సేవే వైద్యుల ప్రధాన ధ్యేయం కావాలి



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో నిర్వహించిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ సిల్వర్ జూబ్లీ మరియు కాన్వకేషన్ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన యువ వైద్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య వృత్తిలో ప్రతిభతో పాటు నైతికత, కరుణ అనే మూల సూత్రాలను ఎప్పటికీ మరవకూడదని ఆయన సూచించారు. వైద్య రంగంలో చదువు ఎప్పుడూ ముగియదని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. నిత్యం నేర్చుకుంటూ, పరిశోధనలు చేస్తూ ముందుకు సాగే వారే ఉత్తమ వైద్యులుగా గుర్తింపు పొందుతారని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాకుండా సమాజ సేవకు అంకితమైన గొప్ప బాధ్యత అని అన్నారు. ఈరోజు పట్టభద్రులైన యువ వైద్యులు సమాజ సేవను తమ వృత్తి ధ్యేయంగా తీసుకొని ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరానికి చెందిన పట్టభద్రులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మహిళలకు వరాల జల్లు కురిపించిన విజయ్



**- టీవీకే పార్టీ అధికారంలోకి వస్తే రూ.2500 నెలసరి భృతి...**
**- ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పెళ్లికి బంగారం హామీ...**
**- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన టీవీకే అధినేత**

**చెన్నై:** మహిళా దినోత్సవం సందర్భంగా టీవీకే పార్టీ అధినేత విజయ్ మహిళలకు పలు హామీలు ప్రకటించారు. టీవీకే పార్టీ అధికారంలోకి వస్తే మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన ప్రకటించారు. అదేవిధంగా సంవత్సరానికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఆడబిడ్డల పెళ్లి సమయంలో 8 గ్రాముల బంగారం అందించడంతో పాటు మహిళలకు ఆర్థిక చేయూతగా రూ. 15 వేల సహాయం అందిస్తామని విజయ్ తెలిపారు. రేషన్ దుకాణాల్లో మహిళలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తమిళనాడులో మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని టీవీకే అధినేత ప్రకటించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## నైనిటాల్ ప్రయాణంలో మహిళకు చేదు అనుభవం



**నైనిటాల్:** ఢిల్లీ నుంచి నైనిటాల్‌కు పర్యాటక యాత్రకు వెళ్లిన ఒక మహిళకు భయంకరమైన అనుభవం ఎదురైంది. ఆమె ప్రయాణిస్తున్న క్యాబ్ డ్రైవర్ లైంగికంగా వేధించడంతో ప్రాణభయంతో కారులో నుంచి దిగిపోయి అడవిలోకి పరుగెత్తాల్సి వచ్చింది. రాత్రంతా చీకటి అడవిలోనే భయంతో గడిపిన ఈ ఘటన ఉత్తరాఖండ్‌లో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీకి చెందిన మహిళ నైనిటాల్‌కు వెళ్లేందుకు ఒక ప్రైవేట్ క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ప్రయాణం కొనసాగుతున్న సమయంలో ఉత్తరాఖండ్ అటవీ ప్రాంతానికి చేరుకున్న తర్వాత డ్రైవర్ కారును నిర్మానుష్య ప్రదేశంలో ఆపాడు. అనంతరం ఆమెపై అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడికి ప్రయత్నించినట్లు బాధితురాలు పేర్కొంది. డ్రైవర్ ప్రవర్తనతో తీవ్ర భయానికి గురైన మహిళ సమయస్ఫూర్తితో కారులో నుంచి బయటపడి సమీపంలోని అడవిలోకి పరుగెత్తింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలిని రక్షించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా క్యాబ్ డ్రైవర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఘటన అనంతరం డ్రైవర్ వాహనంతో పాటు పరారైనట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అతడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

## చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



**–మేజర్ గ్రామపంచాయతీ మల్లు గారి పద్మ...**

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం ఫిబ్రవరి 7** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సూచించారు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని 4 అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షించారు అంగన్వాడీ కేంద్రాలలో వంట గదిలో పరిశీలించారు సర్పంచ్ పద్మ గారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ లు బాలింతలు పిల్లలు వినియోగించుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని టీచర్లు సమయపాలన పాటించాలని సెంటర్లలో ఏమున్నా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు

## రాజుపేట గ్రామంలో బోరు మోటర్ సెట్టు ప్రారంభం



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 7** గంభీరావుపేట మండల కేంద్రంలోని రాజుపేట గ్రామం మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగల్ ఫేస్ బోరు మోటర్ పంపు సెట్టు రాజుపేట గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు ప్రారంభించారు ఈ సందర్భంగా పరిష హనుమాన్లు మాట్లాడుతూ గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగింది పరిష హనుమాన్లు తెలిపారు తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్శ స్నేహలత హనుమాన్లు కు మహిళలు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకిత శిరీష నరేష్ ఉప సర్పంచ్ బండి రాజశేఖర్ ఏఎంసి డైరెక్టర్ హల్లె రాజం వార్డు సభ్యులు దిద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కొడెరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన




**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 7** గంభీరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన చేపట్టారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైఠాయించారు ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సెల్ వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ కార్యదర్శి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు దేవేందర్ శ్రీనివాస్ యాదవ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తిరుపతి పిట్ల రాజేష్ రాకేష్ మహేష్ నవీన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## గంభీరావుపేట మండలానికి ఆరు మహిళ సమైక్య భవనాలు



**మన వార్త ప్రతినిధి గంభరావుపేట మండలం మార్చి 7** గంభీరావుపేట మండలానికి ఆరు మహిళా సమైక్య భవనాలు మంజూరు చేయించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ గంబులపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మండలాభివృద్ధి కోసం ఎన్.ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా కంభీరావుపేట మండలం కేంద్రానికి 3 శ్రీ గాద రాజుపేట మరియు జగదంబ తండాలకు ఒక్కోటి చొప్పున మొత్తం ఆరు మహిళ సమైక్య భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి జిల్లా కలెక్టర్ గారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సాధికారికత లక్ష్యంతో ముందుకు వెళుతుంది కోటి మంది మహిళలు కోటీశ్వరుడు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి మహిళా మణులందరూ అండగా ఉండాలని అందరూ దీవించాలని వారు పేర్కొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేత




**ఎల్లారెడ్డిపేట మార్చి :07 (మన వార్తా ప్రతినిధి)** నేడు జిల్లా పరిషత్ త్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట యందు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో ( గిఫ్ట్ ఏ స్మైల్ ) సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తెలిపారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ మాట్లాడుతూ 100శాతం ఫలితాలతో అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ హమీద్ మాజి ఏఎంసీ చైర్మన్ హనుమంత రెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలనూరు వేణు వార్డు సభ్యులు గొల్లపల్లి స్వామి గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయులు విద్యార్థిలు పాల్గొన్నారు

## మహిళ సంఘాల సభ్యులకు ఘన సన్మానం..

**–మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్...**

**ఇల్లంతకుంట,మార్చి 07 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని కేశన్నపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ పోతరాజు చంటి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. నేడు జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సంఘాల సభ్యులను సర్పంచ్ పోతరాజు చంటి మరియు పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. మహిళా సాధికారతతోనే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వజ్జపల్లి శ్రీకాంత్,వార్డు సభ్యులు సంజీవరావు,మధు,లక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సీఏ రాజు,గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## ముక్తిధామం హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనుల పురోగతి



**–మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలన...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మార్చి 7 మన వార్త :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం పరిధిలోని తుర్కపల్లి డివిజన్-190లో ఉన్న సంజీవ్ రెడ్డి గార్డెన్స్ సమీపంలోని ముక్తిధామం హిందూ శ్మశానవాటికలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 మరియు 191 ఇన్‌చార్జ్ రాజ్ జీతేందర్ నాథ్ పరిశీలించారు. ఈ సందర్భనలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా శ్మశానవాటికలో చేపడుతున్న పలు మౌలిక వసతుల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా పైప్‌లైన్ పనులు, నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న వాటర్ లైన్ వ్యవస్థ, దహన వేదికల నిర్మాణం, ధ్యాన మందిరం (మెడిటేషన్ రూమ్) నిర్మాణ పనులు, సమాధి ప్రదేశానికి చుట్టూ నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులు, బోర్ సౌకర్యాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. పనుల పురోగతిపై అధికారులు అందించిన వివరాలను పరిశీలించిన అనంతరం, పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని రాజ్ జితేందర్ నాథ్ సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందే విధంగా అన్ని పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. శ్మశానవాటికలను శుభ్రంగా, సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు కూడా పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ ఇంజనీర్ ప్రశాంతి, అసిస్టెంట్ ఇంజనీర్ రావళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు శ్మశానవాటిక కమిటీ సభ్యులు జి. ఆనంద్ రెడ్డి, రామచందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, పుట్నాల కృష్ణ, శంకర్, గౌడ్ తదితరులు హాజరై పనుల వివరాలను తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, సంపత్ యాదవ్, నవీన్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, దేవా తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరింత మెరుగైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు నమూనా ప్రాజెక్టులను అధ్యయనం చేయడం కూడా అవసరమని భావించిన రాజ్ జితేందర్ నాథ్, అధికారులు మరియు నాయకులతో కలిసి ఆర్టీసీ కాలనీలో ఉన్న "స్వర్గ వాటిక" నమూనా శ్మశానవాటికను కూడా సందర్శించారు. అక్కడ అమలు చేసిన అభివృద్ధి పనులు, సౌకర్యాలను పరిశీలించి ముక్తిధామం హిందూ శ్మశానవాటికలో కూడా అదే తరహా సదుపాయాలు ఏర్పాటు చేసే అవకాశాలను అధ్యయనం చేశారు. ఈ తరహా అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ముక్తిధామం హిందూ శ్మశానవాటిక మరింత శుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రదేశంగా మారి స్థానిక ప్రజలకు ఉపయోగపడుతుందని స్థానిక నాయకులు మరియు కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి సన్మానం

**–కేక్ కట్ చేసి కానుకలు పంపిణీ చేసిన మర్రి మమత రాజశేఖర్...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 7 మన వార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సేవలను గుర్తిస్తూ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాయకురాలు మర్రి మమత రాజశేఖర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు మున్సిపల్ శానిటేషన్ కార్మికుల సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా మహిళా దినోత్సవానికి గుర్తుగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి కానుకలు పంపిణీ చేసి వారిని సత్కరించారు. సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం, శుభ్రత మరియు పిల్లల సంరక్షణలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు మరియు శానిటేషన్ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ఈ సందర్భంగా మమత రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రతి రోజు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్న ఈ మహిళా సిబ్బందిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం మరియు నాయకులు ఎప్పటికప్పుడు తోడ్పాటు అందిస్తారని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు మరియు మున్సిపల్ శానిటేషన్ మహిళా సిబ్బంది ఈ సత్కారానికి ఆనందం వ్యక్తం చేశారు. తమ సేవలను గుర్తించి సన్మానించడం గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశారాణి, రామాదేవి, కల్పన, స్వప్న, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు దేవయ్య గౌడ్, ప్రభాకర్, లోకేష్, జమ్దర్, రాజు, ప్రకాష్ గౌడ్, విశాల్, సాయి గౌడ్, మురళి గౌడ్, రాజేష్, అనిల్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సేవలను గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి అందరికీ ప్రేరణగా నిలిచింది. మహిళలు సమాజ అభివృద్ధికి అండగా నిలుస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్షించారు.



## దివ్యాంగ విద్యార్థికి లాప్‌టాప్ అందజేత...



**–హైకోర్టు జడ్జి నందికొండ నర్సింగరావు చేతుల మీదుగా అందజేత...**

**ఇల్లంతకుంట,మార్చి 7 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన మరవేణి చంద్రశేఖర్ యాదవ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ ఆర్కియాలజీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. దివ్యాంగుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉపకార పరికరాల పథకం కింద చంద్రశేఖర్ యాదవ్‌కు లాప్‌టాప్ మంజూరు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ పూజా కార్యక్రమం సందర్భంగా హైకోర్టు జడ్జి నందికొండ నర్సింగరావు చేతుల మీదుగా లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన లాప్‌టాప్ తన ఉన్నత విద్యాభ్యాసంతో పాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీడబ్ల్యూఓ లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాలలో సాధికారతే నిజమైన గౌరవం



**–సామాజిక సేవకురాలు ఉమ్మర్ సుల్తానా.**

**రాయపోల్ మార్చి 7 మన వార్త:**

ప్రపంచంలో ప్రతి మనిషి జీవితం ఒక మహిళతోనే ప్రారంభమవుతుంది. తల్లి గర్భంలో పుట్టి, ఆమె ప్రేమలో పెరిగి, ఆమె ఆశీస్సులతో ముందుకు సాగుతాం. అందుకే మహిళను సృష్టికి మూలం, సమాజానికి వెలుగు, కుటుంబానికి బలం అని అంటారు. మహిళా దినోత్సవం అనేది కేవలం ఒక రోజు మాత్రమే కాదు; అది మహిళల త్యాగం, ధైర్యం, ప్రేమ, సహనం, పోరాటం, విజయాలను గుర్తు చేసుకునే ఒక గొప్ప సందర్భంగా నిలుస్తుంది. మహిళ అనేది ఒక అద్భుతమైన శక్తి. ఆమె ఒకేసారి తల్లి, భార్య, కూతురు, అక్క, చెల్లి, స్నేహితురాలు వంటి ఎన్నో పాత్రలను పోషిస్తుంది. కుటుంబాన్ని కాపాడుతూ, పిల్లలను పెంచుతూ, సమాజానికి మంచి విలువలను అందిస్తూ ఆమె జీవితం ఒక గొప్ప త్యాగగాథగా మారుతుంది. ఒక తల్లి తన పిల్లల కోసం ఎన్నో కష్టాలను భరిస్తుంది. తన సొంత కలల్ని పక్కన పెట్టి, పిల్లల భవిష్యత్తు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తుంది. ఆమె ప్రేమకు, ఆమె సహనానికి ప్రపంచంలో కొలమానం లేదు. చరిత్రను చూసినా, సమాజాన్ని చూసినా మహిళలు ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ఒకప్పుడు మహిళలకు విద్య కూడా అందని కాలం ఉండేది. కానీ వారి ధైర్యం, పట్టుదల వల్లే ఈరోజు వారు ప్రతి రంగంలో తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో మహిళలు అద్భుత విజయాలు సాధిస్తున్నారు. వారు కేవలం తమ కుటుంబాలకే కాకుండా దేశ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళ అంటే కేవలం బలహీనతకు ప్రతీక కాదు. ఆమె ధైర్యానికి, సహనానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక. మహిళలను గౌరవించాలి, వారికి సమాన అవకాశాలు ఇవ్వాలి, వారి కలలను ప్రోత్సహించాలి. ప్రతి మహిళ తన జీవితంలో విజయాన్ని సాధించడానికి సమాజం నుంచి ప్రోత్సాహం అవసరం. ఈ దేశంలో మహిళల కోసం హిందూ కోడ్ బిల్లు ద్వారా సమాన హక్కులు ఇవ్వాలని పోరాడింది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. అలాగే స్త్రీలు చదువుకోవాలని ఎన్నో అవమానాలు భరిస్తూ మహిళలకు విద్యానందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. కానీ ఇంతవరకు చట్టసభల్లో ఇంకా మహిళలకు సమాన వాటా కల్పించడం లేదు. వారి కష్టాన్ని గుర్తించి, వారి ప్రతిభను ప్రోత్సహిస్తే సమాజం మరింత ముందుకు వెళ్తుంది. మహిళ ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఆమె ఒక భావన, ఒక శక్తి, ఒక సృష్టి. ఆమె ప్రేమతో ప్రపంచం అందంగా మారుతుంది. ఆమె ధైర్యంతో సమాజం బలంగా నిలుస్తుంది. ఆమె ఆశయాలతో భవిష్యత్తు ప్రకాశిస్తుంది. అందుకే ప్రతి రోజూ మహిళలను గౌరవిద్దాం. వారి కృషిని గుర్తించుకుందాం. వారి కలలకు రెక్కలు అవ్వుదాం. అదే నిజమైన మహిళా దినోత్సవం మహిళలందరికీ హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహమ్మద్ సుల్తాన ఉమర్ సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు,సామాజిక ప్రజాసేవకురాలు.

# కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు..




**–జామ మస్జిద్‌లో పాల్గొన్న గ్రామ ప్రజలు...**

**ఇల్లంతకుంట,మార్చి 7 (మనవార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని జామ మస్జిద్‌లో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ఇతర కులాల ప్రజలు కూడా పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా జామ మస్జిద్ మొలిసాబ్ మాట్లాడుతూ మత సామరస్యమే భారతీయతకు ప్రధాన లక్షణమని అన్నారు. భారతదేశం అంటేనే భిన్న మతాలు,కులాలు,వర్గాల కలయిక అని,భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ప్రత్యేకత అని తెలిపారు. ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షల్లో పాల్గొంటారని,పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఏ మతానికి సంబంధించిన పండుగ అయినా దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుందని,ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ కూడా మానవాళికి సౌహార్దం,సేవాభావం అనే హితాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా అల్లా ఆశీస్సులు ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,షరీఫ్,రెహాన్,అహద్,ఆఫ్రీద్,ఆసిఫ్,గొడిసెల గోపాల్,గుర్రం రాజిరెడ్డి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ...

**–నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉట్కూరు వెంకటరమణారెడ్డి...**

**ఇల్లంతకుంట,మార్చి 07 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం



పత్తికుంటపల్లె గ్రామానికి చెందిన బోడ రమణారెడ్డి కుమార్తె వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అమరేందర్ రెడ్డి, పారిపెల్లి దేవేందర్ రెడ్డి,బద్దం కృష్ణారెడ్డి,సూరు బీరయ్య, సూరు తిరుపతి,అమరేందర్,పోట్ల మల్లేశం,గూడ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

**–ఆడపిల్లల విద్య, భద్రతకు సమాజం ముందుకు రావాలి లీలా, ఎఫర్ట్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం రూరల్. మార్చి 07.( మన వార్త ప్రతినిధి ).**కుటుంబ వ్యవస్థలో మహిళలు స్తంభంలా నిలబడటమే కాకుండా దేశ నిర్మాణం, సామాజిక అభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో కూడా అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. మహిళల సాధికారత, సమాన హక్కులు, గౌరవం కోసం



కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అని హెల్త్ సూపర్వైజర్ సాగర్ తెలియజేశారు. ఏ. ఎన్. ఎమ్ నర్సమ్మ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు చట్టాలు మరియు హక్కులు గురించి అవగాహన కలిగివుండాలని, మహిళలకు ఎటువంటి సమస్య వచ్చినా 181 నకు ఫోన్ చేయాలని ఇది టోల్ ఫ్రీ నంబరు అని, మహిళలు అన్నింటిలో ముందు ఉండాలని చెప్పారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు గోపి, లావణ్య మరియు లీలా మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆడపిల్లల పుట్టుక, విద్య, అభివృద్ధి కోసం మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం, ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలపై కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా సమాజ బాధ్యత. మరోసారి దేశంలోని సమస్త నారీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదుపరి మహిళలకు శాలువలు కప్పి గౌరవించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నుండి సాగర్, నర్సమ్మ, గంగమ్మ, అంగనవాడి టీచర్ అవలమ్మా , ఎఫర్ట్ సిబ్బంది గోపి, లీలా, లావణ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్



**గజ్వేల్ మార్చ్ 7 మన వార్త ప్రతినిధి** మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది అని,మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ కీర్తిని చాటుతున్నారు అని,ప్రతి ఇంట వెలుగులు నింపే మహిళలకు గౌరవం ఇవ్వడం మన అందరి బాధ్యత అని మహిళలు ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవానికి సార్ధకత లభిస్తుందని అన్నారు,గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ 20, వ వార్డ్ అభివృద్ధి కోసం పురుషులతో పాటు మహిళల సూచనలు,సహకారం ఎల్లప్పుడూ స్వాగతిస్తామని అన్నారు,ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు

# బస్టాండ్‌లో స్వచ్ఛత చర్యలు..

**–ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుభ్రత...**

**ఇల్లంతకుంట,మార్చి 8 (మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా



పాలన□ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మానకొండూర్ శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్,ఎంపీడీఓ శశికళ ఆధ్వర్యంలో రహదారులను శుభ్రం చేయడంతో పాటు బస్టాండ్ ప్రాంగణాన్ని నీటితో కడిగి పరిశుభ్రంగా మార్చారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు రేగుల కార్తీక్,అంతటి శ్రీకాంత్,మామిడి సుశీల,కుమబోయిన ఎల్లవ్వ,అంగన్వాడీ టీచర్లు ఒగ్గు విజయ,బైరి అరుణ,మామిడి వందన,నాయకులు ఒగ్గు రమేష్,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్



**గజ్వేల్ మార్చ్ 7 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 9 వ వార్డ్ కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి రూప దంపతుల మేన కోడలు రుత్విక సాయి కుమార్ రెడ్డి వివాహం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు, ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్ వారితో పాటు కౌన్సిలర్ స్వప్న సురేష్,నాయకులు అశోక్,స్వామి తదితరులు పాల్గొన్నారు

# మహిళల సాధికారతే సమాజ ప్రగతి మూలం




**–సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నరసయ్య...**


**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చ్ 7**సమాజ అభివృద్ధి, పురోగతికి మహిళల సాధికారతే మూలమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య తెలిపారు. రేపటి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని" (08-03-2026) పురస్కరించుకొని శనివారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులు 'హ్యాపీ ఉమెన్స్ డే' అనే ఆంగ్ల అక్షరాల క్రమంలో కూర్చొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపడమైనది. తదనంతరం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బాధ్యతలను కర్తవ్యంగా స్వీకరించి కుటుంబ విలువలను పరిరక్షిస్తూ సమాజ పురోగతికి మహిళలు చేస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో మహిళల విద్య, సాధికారత మరియు హక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమని, మహిళల పట్ల గౌరవభావం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించి సమాన అవకాశాలు కల్పించినప్పుడు సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# BRS పార్టీలోకి భారీ చేరికలు



**కొడిమ్యాల:మార్చి 07 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కోలకాని సత్యం, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి , తైదల వినోద్, భూమి అంజయ్య, సాయి, సతీష్,జలంధర్, లింగయ్య,పోషాలు, అనిల్,దయాకర్ రావు, కాంగ్రెస్, బిజెపి, పార్టీలను వీడి శనివారం రోజున గంగాధర లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ల సమక్షంలో దీ=ా పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పెబ్బేరు తహసీల్దార్ గా సత్యనారాయణ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**పెబ్బేరు.మార్చి07(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండల నూతన తహసీల్దార్ గా సత్యనారాయణ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ మురళి గౌడ్ బదిలీపై సర్వే సెటిల్మెంట్ విభాగం హైదరాబాద్ కు వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కాగా ఆర్ఐ రాఘవేంద్ర రావు,రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కొడిమ్యాల :మార్చి 07 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలో డా,బి,యన్, రావు ఫౌండేషన్ సౌజన్యం అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరంలో గుండె, నరాల, షుగర్ సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ సేవలాందిస్తున్న బి, యన్, రావు సేవలను కొనియాడారు 400 మంది ఇట్టి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు డా,బి యన్ రావు గారు ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిలువరి నారాయణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హస్తకళలపై మహిళలకు అవగాహన...



**చిన్న శంకరం పేట మార్చి 7 ( మన వార్త ప్రతినిధి )** మహిళలు ఆర్థిక అభివృద్ధి కోసం హస్త కళలు ఎంతో ఉపయోగపడతాయని హస్తకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల సూచించారు, శనివారం చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో మహిళలకు హస్తకళలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్తకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు హస్తకళల్లో నైపుణ్యాన్ని సాధించి ఆర్థిక పురోగతిని సాధించవచ్చని హస్తకళల ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు, మహిళలు హస్తకళలు నేర్చుకోవాలి అనుకునేవారికి గ్రామాలలోనే 50 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ కాలంలో రోజుకు 300 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన రామెటీరియల్ ను కూడా సంస్థనే అందిస్తుందని తెలిపారు, డిజైన్ డెవలప్మెంట్ డిజైనింగ్ వర్క్ షాపుల్లో కొత్త కొత్త డిజైన్లు నేర్పడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా తయారు చేసుకున్న ప్రోడక్టులు దేశవ్యాప్తంగా మార్కెటింగ్ చేసుకునే సౌకర్యాన్ని సైతం కల్పించడం జరుగుతుందన్నారు ఇందుకోసం గ్రామాల్లోని మహిళలు ముందుకు వస్తే వారికి ఉన్న నైపుణ్యాన్ని బట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన హస్తకళ అభివృద్ధి కార్యాలయం ఢిల్లీలో ఉందని రాష్ట్రంలో రెండు కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత యాదగిరి, సంస్థ కోఆర్డినేటర్ చౌపల్ శాంతా మహిళా కోష్ సమస్త ప్రతినిధులు లలిత, పరదా సుల్తానా, చెంచల్, విపిన్,తో పాటు మిర్జాపల్లి తండా సర్పంచ్ కిషన్ నాయక్, మిర్జాపల్లి ఉపసర్పంచ్ కుంట రాజు, పాలకవర్గ సభ్యులు నాగమణి, బాలమణి, తోపాటు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ వాణి పాఠశాలలో మహిళా దినోత్సవ సందడి..



**ఇల్లంతకుంట,మార్చి 07 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి పాఠశాలలో శనివారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్,ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా శక్తి,వారి త్యాగాలు,విజయాలకు ప్రతీకగా నిలిచే రోజు మహిళా దినోత్సవమని తెలిపారు. మహిళల గౌరవం,భద్రత మరియు సమాన అవకాశాల ప్రాధాన్యతను గుర్తు చేసే ప్రత్యేక దినమిదని పేర్కొన్నారు. మహిళలు విద్య,వైద్యం,వ్యాపారం,రాజకీయ రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలలో వివిధ ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణగోని శ్రీకాంత్,ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణతో పాటు శిల్ప,సుష్మ,మౌనిక, స్వర్ణ, తిరుమల, రేష్మ, లావణ్య, రాజు, బాబు, శ్రీను, స్వప్న, రవళి, కరుణ,రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...



**చేగుంట మార్చి 7 ( మన వార్త ప్రతినిధి )** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుకు రావాలని విద్య ఉద్యోగం రాజకీయ రంగాలలో మహిళలు ముందుండాలని చేగుంట ఉపసర్పంచ్ రఫి సూచించారు, చేగుంట మేజర్ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపసర్పంచ్ రఫి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు రావాలని, మహిళలు ఆర్థికంగా మంచిగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా బాగుంటుందని మహిళ నే సృష్టికి మూలమని కాబట్టి మహిళలు భయపడకుండా ధైర్యంగా విద్య ఉద్యోగం రాజకీయ రంగాలలో ముందుకు రావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫిక్, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘాల సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పట్టణ 19 వార్డులు కౌన్సిలర్ గా విజయ్ అగర్వాల్

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది...**

**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్( మన వార్త) మార్చి 7** ఆర్మూర్ పట్టణ 19వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ ,నాథన్ పాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్న గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు ఇంటి పార్టీ అని అనివార్య కారణాల వల్ల తాను ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలవడం జరిగిందని ఈ విషయంలో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని,తనకి కచ్చితంగా 19వ వార్డ్ నుండి గెలుస్తానని నమ్మకం ఉండడంతోనే పోటీ చేశానని ఇదే విషయాన్ని గతంలోనే బోధన్ శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి సర్ తో ఆర్మూర్ 19వ వార్డ్ నుండి కచ్చితంగా గెలిచి కాంగ్రెస్ పార్టీ కి గిఫ్ట్ గా తీసుకొస్తానని చెప్పినట్టు తెలిపారు.తాను చెప్పినట్టు గానే ఈరోజు 19వ వార్డ్ నుండి గెలిచి వచ్చానని తనను గెలిపించిన వార్డ్ ప్రజలకి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏబీ చిన్నా అన్న ,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి మేడం , వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి అన్న , మెడిసిటీ దామోదర్ అన్న పాల్గొన్నారు




# జీవితంలో ఏదైనా సాధించగలం అనే నమ్మకం విద్యార్థుల్లో ఉండాలి

**మధిర, మార్చి7( మన వార్త)**విద్యార్థుకు జీవితంలో ఏదైనా సాధించగలమని నమ్మకం ఉంటే తప్పకుండా విజయం సాధించగలరని దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎం రాజకుమారి అన్నారు.శనివారం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ, విద్యార్థులు నెలరోజులు మొబైల్,సోషల్ మీడియా వాడవద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయటం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు.అలాగే ఎంపీసీ, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు.రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని,పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయి : సర్పంచ్ శ్రీనివాసరావు విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు అన్నారు. దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు సమావేశానికి హాజరైన సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ,విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు.లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ,ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.ఉపాధ్యాయుల ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి-ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తాం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 07**ప్రజాపాలన ప్రగతి - ప్రణాళిక జిల్లా లో పకడ్బందీగా అమలు చేయడం జరుగు తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం రోజు నల్గొండ జిల్లా ఉదయాదిత్య భవన్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు , గ్రామ స్థాయి , మండలస్థాయి , నియోజక వర్గ , జిల్లా స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని , ప్రభుత్వ కార్యాలయాలలో , మున్సిపాలిటీ , మండలంలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య , ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగు తుందని , అలానే ధాన్యం కొనుగోలు సీజన్ కూడా మొదలు అవుతున్నందున సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్స్ , కార్పొరేటర్లు సర్పంచులను ఈ కార్య క్రమాలలో భాగస్వామ్యం చేసేందుకు వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం తో పని చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజన్ అధికారులు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ జిల్లా అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సీఎం డి కి స్వాగతం పలికిన జిఎం శాలెం రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7( మన వార్తా ప్రతినిధి)**కొత్తగూడెం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సిఎండి డా.బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ .సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ కొత్తగూడెం ఏరియాలోని ఉపరితల భూగర్భ గనులలో పర్యటించారు. ముందుగా వారు నూతనంగా అనుమతులు వచ్చిన వీకే కోల్ మైన్స్ కు వచ్చారు ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారిని పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.అలాగే సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈరోజు వీకే కోల్ మైన్స్ నందు మొదటిసారిగా ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేయు లారీకి పచ్చ జెండా ఊపి చైర్మన్ బొగ్గు రవాణాలను ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు వికే సిఎం వ్యూ పాయింట్ నుండి వీకే కోల్ మైన్స్ యొక్క భౌగోళిక స్థితిని వికే సిఎం యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పనితీరు, భద్రతా చర్యలు, ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గనుల ప్రాంతాలను పరిశీలిస్తూ కార్మికుల పనితీరును, భద్రతా ప్రమాణాలను తెలుసుకున్నారు. గనులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. కార్మికులు సురక్షితంగా పని చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనుల ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేయాలని కార్మిక సంఘ నాయకులు కూడా సహకరించాలని చైర్మన్ పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపు, ఖర్చుల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.కార్మిక సంక్షేమం సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, కార్మికుల ఆరోగ్యం, విద్య, నివాస సదుపాయాల మెరుగుదలకు సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి సంస్థ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు.అనంతరం వారు పద్మావతి భూగర్భ గనిని సందర్శించి గని యందు బొగ్గు ఉత్పత్తికి వినియోగించే కంటిన్యూస్ మైనర్ ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ లోనికి దిగి మ్యాన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్ కంటిన్యూస్ మైనర్ పని స్థలాలలో సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారితో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ , కొప్పుల వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు రావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు , జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు,ఏఐటియూసి సెంట్రల్ సెక్రెటరీ వి.వెంకట్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అలాగే కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణరాజు, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఏజెంట్ పద్మావతి గని రామ్ భరోస్ మహతో, వికేసిఎం మేనేజర్ రామచంద్ర మురళి, పద్మావతి ఖని మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ అలాగే కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి డిజిటల్ సర్వే పైలట్ గ్రామంగా చిన్న మాసన్ పల్లి గ్రామంలో అవగాహన సదస్సు



**-సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఆర్. సుదర్శన్...**

**రాయపోల్ మార్చి 7 మన వార్త:** రాష్ట్రంలో భూమి రికార్డులలో ఎంత ఉంటే కబ్జాలో కూడా అంతే ఉండాలని భూభారతి భూ రీసర్వే నిర్వహించి ఎలాంటి సమస్యలు లేకుండా డిజిటల్ రికార్డు తయారు చేయడం జరుగుతుందని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఆర్. సుదర్శన్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం చిన్నమాసాన్ పల్లి గ్రామంలో భూభారతి భూ రీసర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో రాయపోల్ మండలం చిన్నమాసాన్ పల్లి, నంగునూరు మండలంలో మరో గ్రామాన్ని భూ రీసర్వే కార్యక్రమం కోసం పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసినట్లు సుదర్శన్ తెలిపారు.భూములపై వివాదాలు లేకుండా స్పష్టమైన రికార్డులు ఉండేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ రీసర్వే చేపట్టిందన్నారు. భూ రీసర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ సిద్ధమవుతుందని, దీంతో భూసంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో నిజాం పాలనలోనే భూమి పూర్తి సర్వే నిర్వహించారని, మళ్ళీ ఇప్పటివరకు భూ సర్వే నిర్వహించలేదన్నారు. కాబట్టి సర్వే ప్రక్రియ సజావుగా పూర్తి కావాలంటే రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. భూముల కొలతల సమయంలో రైతులు తమకు సంబంధించిన పత్రాలు తీసుకువచ్చి సహకరించాలని సూచించారు. రైతుల సహకారంతో రీసర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రేకుల నర్సింహరెడ్డి, తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, ఆర్ఐ రాజమల్లు, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, సర్వేయర్ సిద్ధార్థ, ఎంపీవో శివకుమార్, ఉప సర్పంచ్ భారతమ్మ, వార్డు సభ్యులు

# ప్లాస్టిక్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన సాంస్కృతిక కళాకారులు



**రాయపోల్ మార్చి 7 మన వార్త:**సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో శనివారం రాయపోల్ మండలం రాయపోల్ గ్రామంలో సాంస్కృతిక సారథి బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సాంస్కృతిక సారథి బృందం టీం లీడర్ ఆస రామారావు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, ప్లాస్టిక్ నిషేధం, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వంటి అంశాలపై కళాకారులు మాటలు, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాకారులు ప్రజలకు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలిపారు. అలాగే కారు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు.ఈ కార్యంయక్రమంలో సాంస్కృతిక సారథి బృందం కళాకారులు బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య, తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్, జినుక దేవదాస్, మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన మున్సిపల్ పాలకవర్గం...




**రామాయంపేట మార్చి 7 ( మన వార్త ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు రెండవ రోజు రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని ఒకటో వార్డులో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రావణ్, చైర్మన్ లావణ్య నాగరాజు, ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా,లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామాయంపేట మున్సిపల్ పట్టణంలో నేడు రెండవ రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కార్మికుల ఉదయం 5 నుండి 10 గంటల వరకు ప్రతిరోజు చెత్తను తొలగించడం జరుగుతుందని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు రావని తమ విధులలో భాగంగా సఫాయి కార్మికులు ప్రతిరోజు చెత్తను తొలగించడం మురుగు కాలువలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఉదయం 5 నుండి 10 గంటల వరకు గ్రామంలో పనులు నిర్వహించి అనంతరం వారి ఇంటిలో సైతం పనులు చేసుకోవడం జరుగుతుందని మున్సిపల్ పట్టణం పరిశుభ్రంగా ఉండేందుకు వారు చేస్తున్న పనులు చాలా అభినందనీయమని వారన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త, మున్సిపల్ కమిషనర్ బి శ్రావణ్, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, తో పాటు వివిధ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మౌనికకు జిల్లా కలెక్టర్ పురస్కారం

**-మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి కె విజయ కుమార్, ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్....**

**-ఆడపిల్లల విద్య, భద్రతకు సమాజం ముందుకు రావాలి....**

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 7. ( మన వార్త ప్రతినిధి).**కొత్తగూడెం ఐ.డి.ఓ.సి. సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎఫర్ట్ సంస్థ ఫీల్డ్ సిబ్బంది మౌనికకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ చేత పురస్కారం అందింది. ఈ గౌరవం తమ బాధ్యతలను మరింత పెంచినట్లు సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలో ఎఫర్ట్ క్రై సంస్థ గర్భిణీలు, పిల్లలు, బాలింతల పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తూ కీలక కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై దృష్టి సారించి, కిచెన్ గార్డెన్‌లు, పౌల్ట్రీ గార్డెన్‌లను ప్రోత్సహిస్తున్నారు. కమ్యూనిటీలో బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేస్తున్నారని సంస్థ డైరెక్టర్ కె. విజయకుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మహిళల హక్కులు, సమానత్వం కోసం సమిష్టి కృషి అవసరం. బాలికల విద్య, భద్రతకు సమాజం ముందుకు రావాలని, దేశవ్యాప్తంగా సమస్త మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు కుటుంబ స్తంభంగా నిలిచి దేశ నిర్మాణం, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళా సాధికారత, సమానత్వం కోసం అందరూ కట్టుబడి పనిచేయాలని, బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి, ఆడపిల్లల భద్రతకు కుల, మత భేదాలు మరచి చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఐ.ఏ.ఎస్., జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనిన మరియు ఇతర శాఖ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## ప్రపంచస్థాయి విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అందుబాటులోకి తెస్తుంది మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల

**కల్వకుర్తి.మార్చి 7 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని మాడల్ డిగ్రీ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్వకుర్తి చైర్మన్ బృంగి రత్నమాల ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక‘ 99 రోజుల కార్యాచరణలోకులమతాలకు అతీతంగా అందరికీ ప్రపంచ స్థాయివిద్యనుఅందించేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని విద్యార్థులు సెల్ ఫోన్ల వ్యామోహంలో పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేక్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,సర్పంచ్ లు రమేష్ నాయక్, రవి గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఇంజమురి కరణ్, బాల్ జంగయ్య,పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.




## డోలి రమేష్, డోలి అనురాధ ఆధ్వర్యంలో

**మచ్చ బొల్లారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మార్చి 7 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ మరియు డోలి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు మర్రి మమత రెడ్డి హాజరై మహిళలకు అభినందనలు తెలిపారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు మరియు సామాజిక రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ వేడుకలను ప్రారంభించారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది వంటి సేవా రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు శాలువాలు కప్పి సన్మానించి, బహుమతులు అందజేశారు. వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆ అవకాశాలను వినియోగించుకొని సమాజంలో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిత, సరిత, శ్రీదేవి, ఆర్‌పి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, టీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, మహేష్ చెలిమెల, రాచకొండ వెంకటేష్, డాక్టర్ నార్ల సురేష్, మహమ్మద్ అఫ్జల్, బంటి,మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల హర్షధ్వానాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మహిళల పట్ల గౌరవం మరియు సమానత్వాన్ని చాటి చెప్పే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక మచ్చ బొల్లారం ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాల్గొన్న మహిళలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులైన ప్రతి నిరుపేదకుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాను

**-కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్...**

**కల్వకుర్తి. మార్చి 7 మన వార్తా ప్రతినిధి.**కల్వకుర్తి పట్టణంలోని పదవ వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన కల్వకుర్తి చైర్మన్ బృంగి రత్నమాల ఆమె సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి పనులను స్థానిక కౌన్సిలర్ షేక్ ఏజాస్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో కలిసి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు అందేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు రమేష్ నాయక్,రవిగౌడ్,నాయకులు సతీష్,పడకంటి వెంకటేష్, దున్న సురేష్,వార్డు ఆఫీసర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన భూ నిర్వాసితులు...



**రామాయంపేట మార్చి 7 ( మన వార్త ప్రతినిధి )** రామయంపేట మున్సిపాలిటీ పరిధిలో 765 డీజే మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులను నష్టపరిహారం విస్టంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, నష్టపరిహార విషయంలో మాకు న్యాయం చేయాలని భూ బాధితులు మెదక్ ఆర్ డి ఓ రమాదేవికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ గత కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశం ఏర్పాటు చేసి తగిన నష్టపరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, దీంతో రోడ్డు నిర్మాణానికి భూములు ఇవ్వడానికి అంగీకరించామని ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారం చెల్లించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు, 2022 సంవత్సరంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నివేదిక ప్రకారం భూముల విలువ మెదక్ రోడ్డులో 7000 రూపాయలు గజానికి ఉండగా భూ నిర్వాసితులకు వచ్చిన నోటీసులో 2000 మాత్రమే చెల్లిస్తున్నారని సబ్ రిజిస్టర్ విలువ ప్రకారం మూడంతలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం 2000 రూపాయలు గజం చొప్పున చెల్లించడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వారు వాపోయారు అదేవిధంగా హైదరాబాదు రోడ్డులో గజం ధర 5000 రూపాయలు ఉండగా దానికి ప్రభుత్వం 15000 రూపాయలు చెల్లించాల్సింది పోయి కేవలం 2500 మాత్రమే చెల్లిస్తున్నారని దీంతో చాలా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా వ్యవసాయ భూమికి ఎకరాకు కేవలం ఎనిమిది లక్షల 50 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని హెచ్ఎండిఏ పరిధిలోని ఆర్ ఆర్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 45 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని కానీ రామాయంపేట లో మాత్రం 850000 చెల్లించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, బోరు బావుల విషయంలో సైతం రైతులకు నష్టం జరుగుతుందని నష్టపరిహారం చెల్లించడంలో అన్యాయం జరుగుతుందని మాకు న్యాయం చేయాలని వారు కోరారు. మెదక్ రోడ్డులో గజంకు 21 వేల రూపాయలు చెల్లించాలని, హైదరాబాదు రోడ్డులో 15 వేల రూపాయలు చెల్లించాలని, ఎకరం భూమికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరారు, మాకు సరైన నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని లేని పక్షంలో మా భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని వారు తెలియజేశారు.

## గుర్కా మంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఘనమైన నివాళులు

**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్...**

**కల్వకుర్తి. మార్చి 7. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ (93) మంగళవారం కన్నుమూశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. ఈరోజు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్వగృహంలో వెళ్లి మాతృమూర్తి మరణం పట్ల కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గుర్కా మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కన్నతల్లి మరణంతో శోకతప్తులైన జైపాల్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా పలకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ జోగు వీరయ్య కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ కోట్యా హెచ్ఆర్ మహేష్ రాజశేఖర్ ప్రవీణ్ కుమార్ రాజేందర్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన రెండో విడత వార్డ్ మెంబర్ల శిక్షణ




**శంకరపట్నం:మార్చి07(మనవార్త ప్రతినిధి)** గత ఐదు రోజులుగా శంకరపట్నం మండలం కాచాపూర్ రైతు వేదికలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,,గ్రామీణాభివృద్ధి,పారదర్శక పరిపాలన,పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం,నిధుల వినియోగం,ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుద్ధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకొని పారదర్శకంగా పనిచేయాలని వార్డు సభ్యులకు సూచించారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ,ఎంపీవో ప్రభాకర్,గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి-మధుకర్,ట్రైనర్స్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు




**చిన్న శంకరంపేట మార్చి 7( మన వార్త ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు రెండవ రోజు చిన్న శంకరంపేట మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు, కామారం గ్రామంలో సర్పంచ్ సుజాత రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో దామోదర్ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు, గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు, ప్రభుత్వ పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ కార్మికులు తొలగించారు, గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఇంకుడు గుంత నిర్మించాలని సర్పంచ్ సుజాత రమేష్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత రమేష్ ఉపసర్పంచ్ గడిల సుధాకర్ పాలకవర్గ సభ్యులు గడిల హేమలత, సిద్ధిరాములు, మేకల రాములు, పంచాయతీ కార్యదర్శి సుహాసిని, గ్రామస్తులు గోపాల్, బండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు

## శోభాయమానంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 07** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టుపితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరుమల వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణస్వామి వారికి నక్షత్ర మంగళహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# నూతన మోటర్ ఏర్పాటు



**వాజేడు మార్చి 7 మనవార్త** వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుముల సంధ్యారాణి బోర్ లో నూతన మోటర్ ఏర్పాటు చేసారు. 6,7,8 వార్డ్ లలో నల్లనీళ్ళు తగినంత రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో, గ్రామసభలో వార్డ్ సభ్యులు తక్షణమే మా వార్డ్ లలోని ప్రజలకు నల్లనీళ్ళు వచ్చేలా ఏర్పాటు చేయలని తెలపడంతో,త్రాగు నీళ్లతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో,వచ్చే ఎసవికాలం దృష్టిలో పెట్టుకొని పాత బోర్ లో నూతన ఫైవ్ ఎచ్ పి మోటర్ ఏర్పాటు చేశారు. నూతన మోటర్ బోర్ లో వేయడంతో 6,7,8 వార్డ్ లకు నల్ల నీళ్లు చరిపోయేంత వస్తాయని అ వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, అనుముల సంధ్యారాణికి ధన్యవాదములు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి హస్తకళలు ఎంతో ఉపయోగపడతాయి...

**-హస్తకలల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల....**

**చేగుంట మార్చి 7 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో మహిళలకు హస్తకళల పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల హాజరై మహిళలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తకళల అభివృద్ధి కోసం మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు, గ్రామాల్లో ముందుగా మహిళలకు ఉన్నటువంటి నైపుణ్యాన్ని బట్టి సర్వే నిర్వహించి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని హస్తకళల అభివృద్ధి కార్యాలయం ఢిల్లీలో ఉన్నదని రాష్ట్రంలో మొత్తం రెండు కార్యాలయాలు మాత్రమే ఉన్నాయని మెదక్ జిల్లాలో మొదటగా చేగుంట మండలం కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్, హస్తకలల అభివృద్ధి సంస్థ జిల్లా అధికారులు పరిదా సుల్తానా, లలిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య మహిళ కార్మికులకు ఘన సన్మానం

**-పారిశుద్ధ్య మహిళ కార్మికుల సేవలు విలువైనవి...**
**-ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్...**

**రాజన్న సిరిసిల్ల మార్చి 07 ( మన వార్త)** ధర్మ టీచర్ యూనియన్ సిరిసిల్ల జిల్లా శాఖ వేములవాడ పట్టణంలో అంబేద్కర్ నగర్ లో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని మహిళా పారిశుధ్య కార్మికులు మన సమాజానికి గొప్ప సేవలు చేస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆ మహిళ సేవలు సమాజంలో కనబడవు. పట్టణాల్లో చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువల పరిశుభ్రత, ఆసుపత్రులు లేదా కార్యాలయాల శుభ్రపరిచే పనులలో దళిత బహుజన మహిళలే పనిచేస్తున్నారు. ఈ దేశంలో మహిళల హక్కులు సాధికారత కోసం పూలే అంబేద్కర్ పోరాడారు. భారత రాజ్యాంగం ప్రతి మహిళకు గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని ఇచ్చింది. అయినప్పటికీ మహిళలు ఇంకా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆత్మగౌరవంతో జీవించాలని కోరారు. ధర్మ టీచర్ యూనియన్ కో కన్వీనర్ మల్యాల రామస్వామి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సమాజం కోసం సేవ చేస్తున్నారు. వారిని ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వారి యొక్క సేవలను ప్రభుత్వం గుర్తించి వారు ఆత్మగౌరవంగా బ్రతకాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఎప్పటికప్పుడు తగిన మెడిసిన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంపతి రమేష్ , మల్యాల రామస్వామి, అక్కెనపల్లి కమలాకర్, బాలే రంజిత్ కుమార్, జింక శ్రీధర్, దికొండ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నాగస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చ్ 7**నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ ఎన్ఆర్ఐ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతలపల్లి కళ్యాణ్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగెట్ సుధాకర్ గారు,ధర్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిక్కా దినకర్ Nsui సిరికొండ అధ్యక్షుడు ప్రణీత్ రెడ్డి ఎల్లయ్య హరీష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ సిమిలేషన్ కు ఎంపికైన రాయపోల్ విద్యార్థి



**రాయపోల్ మార్చి 7 మన వార్త** విద్యార్థులలో అంతర్జాతీయ అంశాలపై అవగాహన, దౌత్య నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే ఉద్దేశంతో సిద్ధిపేట ఐటిసి వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్‌హా సిమిలేషన్‌లో పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ కు చెందిన విద్యార్థిని పూజ రాష్ట్ర స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిలిప్పీన్స్ దేశ రాయబారిగా అనుకరించి రాష్ట్ర స్థాయి సిమిలేషన్‌లో పాల్గొనే అవకాశం ఆమెకు లభించింది. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు సావిత్రి మెంటర్‌గా శిక్షణ ఇచ్చిన ఫలితంగా పూజ ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు విద్యార్థిని పూజను, ఆమెకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు సావిత్రిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్థులు కూడా దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 7** సిరికొండ మండలం మైలారం గ్రామంలోని భూపతిరెడ్డి సార్ సహకారంతోని సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ సర్దాన్ సదానంద్ ఉపసర్పంచ్ నితీష్ వార్డు సభ్యులు చిన్నదాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 7**బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచార్ సిరికొండ గ్రామంలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామంలోని సమస్యలను కూడా ప్రజలతో చర్చించారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి,మార్చి 07(వన వార్త ప్రతినిధి)**చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి,ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి, కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మహిళా సాధికారత,సమాజంలో మహిళల పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి కేటీఆర్. కేటీఆర్ మాట్లాడుతూ,ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ పురుషాధిపత్యం ఎక్కువగా ఉందని అన్నారు. మహిళలు ఎన్నో కష్టాలను తట్టుకుని తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధి కోసం మూడు పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు వీహబ్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు వ్యాపార రంగంలో ప్రోత్సాహం అందించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలంగా నిలబడాలని,పెళ్లి తర్వాత కూడా స్వతంత్రంగా జీవించాలని సూచించారు. త్వరగా పెళ్లిళ్లు చేసుకోవడం కంటే ముందుగా చదువు పూర్తి చేసి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని,భవిష్యత్తులో మహిళా రిజర్వేషన్ మరింత బలపడుతుందని తెలిపారు. సమాజంపై అవగాహన ఉన్న మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళల పాత్ర సమాజంలో అత్యంత గొప్పది సబితా ఇంద్రారెడ్డి,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,మహిళల పాత్ర ప్రతి కుటుంబంలో,సమాజంలో ఎంతో గొప్పదని అన్నారు. గతంలో మహిళలు ఎన్నో కఠిన పరిస్థితులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఒకప్పుడు వంట చేసే మహిళలకు రాజకీయాలు రావు అనే అభిప్రాయం ఉండేదని,కానీ తాను రాజకీయాల్లో రాణించి ఆ భావనను తప్పు అని నిరూపించానని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటికి నల్లనీళ్లు అందించిందని,కేసీఆర్ కిట్ మహిళలకు ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష లాంటివారని అభివర్ణించారు. మహిళా సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం సునీత లక్ష్మారెడ్డి. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,మహిళలకు సమాన వేతనం కోసం జరిగిన పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. కేసీఆర్ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,కేసీఆర్,కిట్ వంటి పథకాలు అమలు చేసి మహిళలకు మేలు చేశారని చెప్పారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, మహిళల వ్యాపార ప్రోత్సాహం కోసం వీహబ్ వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నారని,రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడం లక్ష్యంగా మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల ప్రోత్సాహానికి కార్యక్రమం నవతా రెడ్డి,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి,మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి కేటీఆర్ కారణమని తెలిపారు. చందానగర్ కార్పొరేటర్‌గా అవకాశం ఇచ్చి గెలిపించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి మహిళలు హాజరయ్యారని,వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించినట్లు చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించారని,కాలనీల్లో మహిళలకు పట్టాలు ఇచ్చి ప్రత్యేక భవనాలు నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ కారక నివారణ వైరస్ వాక్సిన్



**ఎల్లారెడ్డి పేట మార్చి 07 : (మన వార్త ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 14 సంత్సరాల వయస్సు ఉన్న (2011 లో జన్మించిన ) అమ్మాయిలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్ పి వి ( హ్యూమన్ పంపిల్లోమా వైరస్ )వాక్సిన్ తేది 08-03-2026 నుండి మన ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం (సర్కార్ దావఖన ) లో ఇవ్వబడునని డాక్టర్ రఘు తెలిపారు, హెచ్ పి విఅనేది ఒక సాధారణ వైరస్. ఇది అనేక రకాల కాన్సర్ లకు దారి తీస్తుందన్నారు. ఈ హెచ్ పి వి వాక్సిన్ ద్వారా భవిష్యత్ లో రాగాల అనేక రకాల కాన్సర్ లు రాకుండా నివారించ గల్గుతుందని. ఇట్టి అవకాశన్ని వినియోగించుకొని రాగాల కాన్సర్ వ్యాధులనుండి రక్షణ పొందగలరని ఆయన కోరారు

## నూతన సి ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ ల ఫోరం మండల అద్రక్షులు




**ఎల్లారెడ్డి పేట మార్చి 07 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్ ను సర్పంచ్ ల ఫోరం ఎల్లారెడ్డిపేట మండల అద్రక్షులు దోమ్మాటి నరసయ్య మర్యాద పూర్వకంగా శనివారం కలుసుకున్నారు, సి ఐ ని కలిసిన వారిలో ఏఎంసీ వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి లు కలిసి విషెస్ తెలిపారు,

## విద్యార్థుల్లో అవగాహన పెంచిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 7** విద్యను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. సోమవారం సిరికొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే, చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి ఆలోచనలు కూడా అవసరమని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత..



**జమ్మికుంట, మార్చి 07( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15, 25 , 26 వార్డులలో పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శానిటేషన్, డ్రైనేజ్ పనులు నిర్వహించారు. అనంతరం పలు వార్డులలోని పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను కమిషనర్ అయాజ్, విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వాడే పేపర్ కానీ, తినే ఆహార పదార్థాలు కానీ ఆరుబయట వేయరాదని, చెత్తను ఇష్టానుసారంగా ఆరుబయట వేయడం వల్ల దోమలు, ఈగలు వాటిపైన వాలి అనారోగ్యశీ భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా నిల్వ చేసి మున్సిపల్ చేతసేకర వాహనానికి అందించాలని అన్నారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు అధికారులు, సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.

# సృష్టి లో స్త్రీ పాత్ర ప్రదానం..

**–ఇల్లందకుంట పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...**

**ఇల్లందకుంట,మార్చి07( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు.




ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము ప్రపంచంలో మహిళల పాత్ర గణనీయమని సమాజంలో చదువుకున్న మహిళలు ఉన్నట్లయితే ఆ ఇల్లు, ఆ గ్రామము, దేశము అభివృద్ధి చెందుతుందని,చదువుకున్నటువంటి మహిళలు ఉన్నట్లయితే ప్రపంచమే ఒక ఆదర్శ ప్రాంతమవుతుందని, ప్రతి మహిళ చదువుకోవాలని, అన్ని విభాగాలలో రాణించాలని, మహిళ ఒక స్త్రీ శక్తిగా మారాలని అప్పుడే మన దేశం బాగుపడుతుందని తెలిపారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని చెప్పారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, సృష్టిలో స్త్రీ పాత్ర ప్రధానమైనదని గుర్తు చేశారు. మహిళలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేమని మహిళ ఒక తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జయప్రకాష్,వేణు,సత్యం, శంకర్,సమ్మిరెడ్డి, ఐలయ్య, సురేష్, రామకృష్ణ,అన్నపూర్ణ, ఉమాదేవి, లావణ్య, వనిత, తిరుమల, స్రవంతి, పరమేశ్వర్, దేవేందర్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే..




**జమ్మికుంట, మార్చి 07( మన వార్త ప్రతినిధి ):**పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ థామస్ పాఠశాల ప్రారంభం నుండి చుట్టు పక్కల గ్రామాల పేద పిల్లలకు క్రమశిక్షణ తోపాటు నాణ్యమైన విద్య అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి వెళ్ళేలా విద్యను నేర్పిన పాఠశాల అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కన్నవారి కళలను నెరవేర్చాలి ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, చింతల శ్రీనివాస్, పోల్నేనీ అజయ్ , కొలుగూరి సురేష్ , మంద రాధ.రాజేష్, పోలు దివ్య బిక్షపతి, పోల్నేనీ శిల్పా వేణు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన..



**జమ్మికుంట, మార్చి 07( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ పరిధి ఐదో వార్డు పిట్టల వాడలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఆరోగ్యలక్ష్మి కమిటీ వేసి గర్భిణీ స్త్రీలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించారు. మరియు పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్, అంగనివాడి టీచర్ పొనగంటి కవిత,ఆయా తిరుమల, ఏ ఎన్ ఎం పర్వీన్ సాదిక,ఆశ కార్యకర్త కొలుగురి సుజాత,హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ రోమాల రాజ్ కుమార్,పిట్టల రమేష్,బాలింతలు,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ బంగారంతో నగల వ్యాపారికి బురిడీ..

**జమ్మికుంట, మార్చి 07( మన వార్త ప్రతినిధి):**నకిలీ బంగారం తో నగల దుకాణం యజమానిని మోసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. జమ్మికుంట లోని విజయగిరి యాదగిరి జువెలర్స్ యజమాని విజయగిరి యాదగిరి ని గుర్తు తెలియని వ్యక్తులు తన నగల దుకాణంకు ఈ నెల 06 న ఉదయం 10:30 కి షాపులో పనిచేసుకుంటూ ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఒక మహిళ, ఒక పురుషుడు కస్టమర్లుగా షాప్ లోకి వచ్చి వారి దగ్గర ఉన్న (నకిలీ బంగారం) ఒక బ్రాస్లెట్ ఒక చైన్ ఎక్స్చేంజ్ కావాలని ఇచ్చి తిరిగి 23. 8 గ్రాముల బంగారాన్ని తీసుకొని వెళ్ళిపోయారు. వెళ్లిపోయాక వారు ఇచ్చిన బంగారాన్ని చెక్ చేసుకోగా అది నకిలీదని తేలడంతో తను మోసపోయానని తెలుసుకున్నాడు. నగల దుకాణం యజమాని బంగారం విలువ సుమారు రూ . 70,000 ఉంటుందని తెలుపగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మేడిపల్లి ఎంఆర్ఓ కార్యాలయంలో వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు...




**–ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 7, మనవార్త :**పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని, ఆ ఉద్దేశంతోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నేడు మేడిపల్లి లోని ఎంఆర్ఓ కార్యాలయంలో వాటర్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేశారు. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలు, వృద్ధులు మంచినీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ు ఈ వాటర్ డిస్పెన్సర్ ద్వారా కార్యాలయ సిబ్బందితో పాటు, పనుల నిమిత్తం వచ్చే సందర్శకులకు నిరంతరం చల్లని మంచినీరు అందుబాటులో ఉంటుంది. ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తుంగతుర్తి రవి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దార్ కృష్ణ చైతన్య, డీటీ సైది రెడ్డి, ఆర్ఐ లు రాకేష్, చంద్రకళ, హరీష్, మరియు ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, పఠాన్,నితిన్, శివాజీ, శ్రీనివాస్, రాజు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆరో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత–నరేష్



**జమ్మికుంట, మార్చి 07( మన వార్త ప్రతినిధి)** మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆరో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత–నరేష్. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత–నరేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది అని,మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ కీర్తిని చాటుతున్నారు అని,ప్రతి ఇంట వెలుగులు నింపే మహిళలకు గౌరవం ఇవ్వడం మన అందరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవానికి సార్థకత లభిస్తుందని అన్నారు. వార్డ్ అభివృద్ధి కోసం మహిళల సూచనలు,సహకారం ఎల్లప్పుడూ స్వాగతిస్తామని అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.


# బంగారం ధరలు నగరాల వారీగా తాజా రేట్లు







**హైదరాబాద్,** దేశవ్యాప్తంగా బంగారం ధరలు రోజువారీగా మారుతూ ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్ విలువ, అలాగే ప్రపంచ రాజకీయ పరిణామాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు గోల్డ్ మార్కెట్‌లో హెచ్చుతగ్గులకు ప్రధాన కారణంగా మారుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పెట్టుబడిదారులు అనిశ్చిత పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకోవడం వల్ల కూడా ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ. 1,58,751గా నమోదైంది. అదే సమయంలో 22 క్యారెట్ బంగారం ధర రూ. 1,45,416గా ఉండగా, 18 క్యారెట్ బంగారం ధర రూ. 1,19,063గా ఉంది. వివిధ నగరాల్లో పన్నులు, ఇతర ఖర్చుల ఆధారంగా ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా జరుగుతున్నాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో వరుసగా రెండో రోజు కూడా బంగారం ధరలు తగ్గినట్లు వ్యాపార వర్గాలు తెలిపాయి. గత కొన్ని వారాల్లో ధరలు భారీగా పెరగడంతో కొంతమంది పెట్టుబడిదారులు లాభాలను సేకరించేందుకు అమ్మకాలకు దిగడం వల్ల మార్కెట్‌లో స్వల్ప తగ్గుదల కనిపించింది. అయినప్పటికీ బంగారం పై డిమాండ్ మాత్రం కొనసాగుతూనే ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో మాత్రం బంగారం ధరలు ఇంకా బలంగా కొనసాగుతున్నాయి. స్పాట్ గోల్డ్ ధర ఒక ఔన్స్‌కు సుమారు 5,095 డాలర్ల వరకు చేరినట్లు మార్కెట్ సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థలపై ఉన్న ఆందోళనలు కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల గ్లోబల్ మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు కూడా స్వల్పంగా పెరిగాయి. ఫ్యూచర్స్ ధరలు సుమారు 0.03 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,61,675కు చేరాయి. గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ ధర రూ. 1,61,634 వద్ద ముగిసినట్లు మార్కెట్ డేటా వెల్లడిస్తోంది. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో చిన్న మార్పులు ఉన్నప్పటికీ పెట్టుబడిదారుల ఆసక్తి తగ్గలేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి 29న గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు 10 గ్రాములకు రూ. 1,80,779 వరకు చేరి రికార్డు స్థాయిని నమోదు చేశాయి. ఆ సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో దేశీయ మార్కెట్‌లో కూడా బంగారం ధరలు చరిత్రాత్మక స్థాయికి చేరుకున్నాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, అలాగే భద్రమైన పెట్టుబడిగా బంగారం పై పెరుగుతున్న డిమాండ్ కారణంగా రాబోయే రోజుల్లో కూడా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు. పెట్టుబడిదారులు అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తూ బంగారం కొనుగోలు లేదా పెట్టుబడుల విషయంలో నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబోలో కొత్త సినిమా



**హైదరాబాద్** టాలీవుడ్‌లో విజయవంతమైన కాంబినేషన్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన నటుడు వెంకటేష్ మరియు దర్శకుడు అనిల్ రావిపూడి జోడీ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే వీరి కాంబినేషన్‌లో వచ్చిన పలు చిత్రాలు ప్రేక్షకాదరణ పొందడంతో పాటు వాణిజ్యపరంగా కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో వినోదాత్మక చిత్రాన్ని తెరకెక్కించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ కొత్త ప్రాజెక్ట్‌కు వెంకటేష్ కూడా సమ్మతి తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం కథా రూపకల్పన మరియు స్క్రిప్ట్ పనుల్లో దర్శకుడు బిజీగా ఉన్నారని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇప్పటికే వీరి కాంబినేషన్‌లో వచ్చిన కొన్ని సినిమాలు ప్రేక్షకులను బాగా అలరించాయి. వినోదానికి ప్రధాన ప్రాధాన్యత ఇచ్చే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండటంతో ఈ జోడీకి మంచి క్రేజ్ ఏర్పడింది. అదే జోష్‌ను కొనసాగిస్తూ మరోసారి ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని అందించే కథను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నటుడు కళ్యాణ్ రామ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. కథలో కీలక మలుపు తిప్పేలా ఆయన పాత్ర ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. వెంకటేష్ మరియు కళ్యాణ్ రామ్ ఒకే సినిమాలో కనిపించనున్నారనే వార్త ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఇక ఈ సినిమాలో వెంకటేష్ సరసన హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. గతంలో తన ప్రతిభతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కళ్యాణ్ రామ్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎంపిక ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. చిత్ర బృందం త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రానికి సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించనుండగా సినిమాటోగ్రఫీ బాధ్యతలను సమీర్ రెడ్డి నిర్వహించనున్నారు. నిర్మాణ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ సంస్థలు కలిసి చేపట్టనున్నాయి. ప్రస్తుతం వెంకటేష్ నటిస్తున్న సినిమా పూర్తయ్యిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ చిత్రీకరణ ప్రారంభం కానుంది. జూన్ నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి సంక్రాంతి సీజన్‌ను లక్ష్యంగా పెట్టుకుని సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు సమాచారం. దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేకమైన హాస్యశైలి, వెంకటేష్ టైమింగ్ కామెడీ మరియు ఇతర నటీనటుల పాత్రలు కలిసి ఈ చిత్రాన్ని పెద్ద వినోదాత్మక సినిమాగా నిలబెట్టే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## టీమిండియాలోని ప్రతి ప్లేయర్‌తో ప్రమాదమే





**అహ్మదాబాద్,** టీమిండియాతో పోటీ పడటం సులభం కాదని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ వ్యాఖ్యానించారు. భారత జట్టులో కేవలం జస్ప్రీత్ బుమ్రా మాత్రమే కాదు, ప్రతి ప్లేయర్ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం కలిగి ఉన్నాడని ఆయన అన్నారు. అందువల్ల ఇండియా జట్టును ఎదుర్కొనే సమయంలో చాలా జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుందని తెలిపారు.మీడియాతో మాట్లాడిన శాంట్నర్, బుమ్రా గురించి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఆయన వరల్డ్ క్లాస్ బౌలర్ మాత్రమే కాకుండా మ్యాచ్ ఫలితాన్ని మార్చగల గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. కీలక సమయాల్లో వికెట్లు తీసే సామర్థ్యం బుమ్రాకు ఉందని అన్నారు.అహ్మదాబాద్‌లో జరగనున్న మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను ఇంకా చూడలేదని శాంట్నర్ తెలిపారు. అయితే ఆ పిచ్‌పై మ్యాచ్ హై స్కోరింగ్‌గా ఉండే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండియా టీమ్‌లో ప్రతి ప్లేయర్ కీలక సమయంలో మ్యాచ్‌ను టర్న్ చేసే సామర్థ్యం కలిగి ఉన్నాడని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## 10 కోట్లు ధురంధర్ 2 దాటిన అడ్వాన్స్ బుకింగ్స్




**హైదరాబాద్,** పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధమవుతున్న 'ధురంధర్ 2 ది రివెంజ్' చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తోంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఒక రోజు ముందుగా అంటే మార్చి 18 సాయంత్రం నుంచే ప్రీమియర్ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ ముందస్తు ప్రదర్శనల కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది సమయంలోనే భారీ స్పందన లభించింది. కేవలం ప్రీమియర్ షోల ద్వారానే దేశవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే దాదాపు పది కోట్ల రూపాయలకుపైగా వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో అనేక ప్రీమియర్ ప్రదర్శనలు ముందుగానే హౌస్‌ఫుల్ కావడం చిత్రంపై ఉన్న ఆసక్తిని స్పష్టంగా చూపిస్తోంది.మొదటి భాగం భారీ విజయాన్ని సాధించడంతో రెండో భాగంపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్ మాధవన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు మూడు గంటల నలభై నిమిషాల సుదీర్ఘ నిడివితో తెరకెక్కిన ఈ చిత్రం యాక్షన్ మరియు భావోద్వేగాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించినట్లు తెలుస్తోంది. మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించిన నేపథ్యంలో ఈ సీక్వెల్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో పోటీగా రావాల్సిన మరో భారీ చిత్రం వాయిదా పడటంతో 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద ఒంటరిగానే విడుదల అవుతూ కొత్త రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## లక్ కోసం ఫైనల్ ముందు హోటల్ మార్పు




**అహ్మదాబాద్,** టీ20 ప్రపంచకప్ ఫైనల్‌కు ముందు భారత జట్టు తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తుదిపోరుకు ముందు టీమిండియా బస చేసే హోటల్‌ను మార్చినట్లు సమాచారం. గతంలో ఇదే నగరంలో కీలక మ్యాచ్‌లు ఆడిన సమయంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.గతంలో అహ్మదాబాద్‌లోని ఒక హోటల్‌లో బస చేసినప్పుడు టీమిండియా రెండు కీలక మ్యాచ్‌లలో ఓడిపోయినట్లు క్రీడా వర్గాలు గుర్తు చేస్తున్నాయి. దీంతో ఈసారి ఫైనల్ మ్యాచ్‌కు ముందు జట్టు బస విషయంలో మార్పులు చేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. గతంలో ఉన్న హోటల్‌కు బదులుగా ఈసారి భారత జట్టు అహ్మదాబాద్‌లోని తాజ్ స్కైలైన్ హోటల్‌లో బస చేస్తోంది. ఈ మార్పు అదృష్టాన్ని మార్చుతుందనే భావనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇంతటితో ఆగకుండా జట్టు మేనేజ్‌మెంట్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సాధారణంగా స్వదేశ జట్టుకు కేటాయించే డ్రెస్సింగ్ రూమ్‌ను కాకుండా ఈసారి విజిటింగ్ జట్టుకు కేటాయించే డ్రెస్సింగ్ రూమ్‌ను ఉపయోగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జట్టు మానసికంగా కూడా కొత్త ఆరంభం కావాలని ఈ మార్పులు చేసినట్లు క్రీడా వర్గాలు చెబుతున్నాయి.ఇక ఫైనల్ మ్యాచ్‌కు ముందు ప్రేక్షకులను అలరించేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ ఏర్పాట్లు చేసింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పాప్ గాయకుడు రికీ మార్టిన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అలాగే దండియా క్వీన్‌గా ప్రసిద్ధి చెందిన ఫాల్గుణి పాఠక్, ప్రముఖ గాయకులు సుఖ్బీర్ మరియు సుఖ్వీందర్ సింగ్ తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు.మరోవైపు ఫైనల్ మ్యాచ్ కోసం దేశవ్యాప్తంగా అభిమానులు అహ్మదాబాద్‌కు భారీగా తరలివస్తున్నారు. ముంబై నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు భారీగా పెరిగినట్లు సమాచారం. దీనిని దృష్టిలో ఉంచుకుని వెస్ట్రన్ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభిమానుల సౌకర్యార్థం రెండు ప్రత్యేక ఏసీ సూపర్ ఫాస్ట్ రైళ్లను అహ్మదాబాద్‌కు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు.ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో నగరంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అభిమానులు కూడా ఈ కీలక పోరును ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే ఈ తుదిపోరు క్రికెట్ అభిమానులకు ఉత్కంఠభరిత అనుభూతిని అందించనుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com